


GST NO: 36ACPPF9587L2ZM
TELTEL/2013/53323

# సమయుజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక
CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 155 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 బుధవారం 03 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్






# వైఎస్ ఆశయాలను కొనసాగిస్తాం



**హైదరాబాద్ సెప్టెంబరు 02 (సమయజ్యోతి ):**

దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రాణహిత - చేవెళ్ల, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని గోదావరి, కృష్ణా నదులపై వైఎస్సార్ తలపెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాకుండా వారి జీవితంలోని చివరి కోరిక నెరవేర్చే వరకు విశ్రమించకుండా పని చేస్తామని స్పష్టం చేశారు.డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి మెమోరియల్ అవార్డు 2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ విప్లవ పితామహుడు, పద్మశ్రీ సుభాష్ పాలేకర్ , శ్రీ పద్మావతి వెంకటేశ్వర ఫౌండేషన్, కృష్ణ సుధా అకాడమీ ఫర్ ఆగ్రోఎకాలజీ వ్యవస్థాపకులు డాక్టర్ చదలవాడ సుధా , డాక్టర్ చదలవాడ నాగేశ్వర రావు గకు డా. వైఎస్ రాజశేఖర రెడ్డి స్మారక తొలి పురస్కారాన్ని ముఖ్యమంత్రి అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "వ్యవసాయం దండక కాదు పండుగ చేయాలన్న వైఎస్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని గోదావరి, కృష్ణా నదులపై తలపెట్టిన ప్రాజెక్టులను కచ్చితంగా పూర్తి చేసి తీరుతాం.కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు, పేలిపోతున్న మోటార్ల కాలంలో బాధల నుంచి రైతులను కాపాడాలని 2007-08 లో ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు వైఎస్సార్ పునరుజ్జీవం కల్పిస్తే తర్వాత ప్రభుత్వంలో రీడిజైనింగ్ పేరుతో తుమ్మిడిహెట్టి నుంచి ఆ ప్రాజెక్టును తప్పించారు.

మిగతా 2 లో

### తల్లినిలా దూషిస్తారని

# అనుకోలేదు

### రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):**

బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో కొంతమంది ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. చనిపోయిన తన తల్లిని కాంగ్రెస్-ఆర్జేడీ ఈ విధంగా దూషిస్తారని ఊహించలేదని అన్నారు. ఈ అవమానం తన తల్లికి మాత్రమే కాదు. బీహార్ తల్లులు, కుమార్తెలకు కూడా అవమానమని వ్యాఖ్యానించారు. మంగళవారం బీహార్ రాజ్య జీవిక నిధి సాఖ్ సహకారి సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా చేసిన ప్రసంగంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ సుమారు 20 లక్షల మంది మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్నాళ్ల క్రితం బీహార్‌లో ఆర్జేడీ-కారగ్రెస్ రాజకీయ కార్యక్రమంలో కొందరు నేతలు తన తల్లి హీరాబెన్‌ను అవమానకరంగా దూషించారని ప్రస్తావించారు. రాజకీయ వేదికలపై చనిపోయిన తన తల్లిని లాగడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

### పార్టీ నుంచి ఎమ్మెల్సీ

# కవిత సస్పెన్షన్



## -బిఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం
## -హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్
## -అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

2 లో

## 5వేలమందివిఆర్‌వోలకు నియామక పత్రాలు

### 5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి)**

నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్లు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామకపత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్‌లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు.

## అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

### వరుసగా రెండోసారి కంపనలతో భారీ నష్టం

**కాబూల్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):**

ఆఫ్ఘనిస్థాన్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. దీంతో 1400 మందికి పైగా మరణించినట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత 5.2 గా నమోదు అయిందని పేర్కొంది. భూకంప కేంద్రాన్ని సైతం గుర్తించినట్లు- తెలిపింది. నంగర్హర్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్య ప్రాంతంలో 34 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించిందని వివరించింది.

మిగతా 2 లో



మొదటిపేజీ తరువాయి

# వైఎస్ ఆశయాలను కొనసాగిస్తాం

రైతాంగానికి మేలు చేయాలని, చేవెళ్ల, వికారాబాద్, తాండూరు, కొంత కొడంగల్ ప్రాంతం చివరి ఆయకట్టు వరకు నీరివ్వాలన్న వైఎస్సార్ ఆశయానికి అనుగుణంగా తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల కడతాం. ఫ్లోరైడ్ మహమ్మారి నుంచి నల్గొండ ప్రజలను రక్షించాలని సంకల్పించిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. రైతునే రాజును చేయాలన్న ఆలోచనతో వైఎస్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మరుక్షణం రైతాంగానికి ఉచిత విద్యుత్ కు సంబంధించిన ఫైలుపై సంతకం చేయడమే కాకుండా రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేశారు. 1300 కోట్ల రూపాయల మేరకు రైతుల బకాయిలను రద్దు చేశారు. దేశంలో రైతులకు ఉచిత కరెంటు ఇవ్వాలంటే తప్పనిసరిగా వైఎస్సార్‌ను గుర్తు చేసుకోకతప్పని రీతిలో అందరి మదిలో వారు స్థానం పదిలం చేసుకున్నారు.వైఎస్సార్ ఆలోచనల కొనసాగింపుగా వారు ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీలను తమ ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలు పెంచాం. ఫీజు రీయింబర్స్ మెంట్ కొనసాగిస్తున్నాం. వైఎస్ ఆలోచన, వారి స్ఫూర్తితోనే దేశంలోనే మొట్ట మొదటిసారి రాష్ట్ర వ్యాప్తంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం.రైతు సంక్షేమం కోసం అధికారంలోకి రాగానే 25 లక్షల మంది రైతులకు 20 వేల కోట్ల రూపాయల మేరకు రుణాలను మాఫీ చేసి విముక్తులను చేశాం. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అన్న రోజుల నుంచి వరి వేసుకోండి, బోనస్ ఇచ్చి మరీ కొనుగోలు చేస్తామని ప్రోత్సహించాం. ఈరోజు దేశంలోనే అత్యధికంగా 2.85 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి మొదటి స్థానంలో నిలిచాం.కేంద్ర ప్రభుత్వం సరిగా సహకరించని కారణంగా రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు వచ్చాయి. పాలేకర్ సూచించినట్టు మార్గంలో రాష్ట్రంలో వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అవసరమైన ప్రణాళికలు రచిస్తాం. విద్యార్థి దశ నుంచి వైఎస్‌కు వెన్నంటి నిలిచిన మిత్రుడి కోసం కేవీపీ రామచంద్ర రావు తన శక్తినంతా ధారపోశారు. వైఎస్ ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న సందర్భంలో కూడా వారి వెంట నిటారుగా నిలబడ్డారు. వైఎస్ మరణించి 16 సంవత్సరాలు పూర్తయినా, వారిపై ఉన్న అభిమానంతో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం..” అని ముఖ్యమంత్రి అన్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , హర్యాన మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి , మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

**హైదరాబాద్,సెప్టెంబర్2(సమయజ్యోతి):**

బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.



---

మొదటిపేజీ తరువాయి

# అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలోని మారుమూల పర్వత ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 6.0 తీవ్రతతో భూకంప సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 800 మందికి పైగా మరణించారు. ఈ భూకంపం ఘటన చోటు- చేసుకున్న కేవలం రెండు రోజులకే మళ్లీ తాజాగా భూకంపం సంభవించింది. అయితే మంగళవారం సంభవించిన భూకంపం అనంతరం వరుసగా ఐదు ప్రకంపనలు సంభవించాయి. దీంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే వేలాది మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సైతం భారీగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్.. ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటి. అలాంటి ఆ దేశాన్ని 2021లో తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ దేశానికి అంతర్జాతీయ సహాయం అందడం క్రమంగా తగ్గిపోయింది. అంతేకాకుండా.. ఆ దేశాన్ని ప్రకృతి విపత్తులు సైతం చుట్టు-ముడుతున్నాయి.మంగళవారం సంభవించిన భూకంపంపై తాలిబన్ల ప్రధాన ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. కునార్ ప్రావిన్స్ ఒక్క ప్రాంతంలోనే 1,411 మంది మరణించారని తెలిపారు. అలాగే దాదాపు 3 వేలకుపైగా ప్రజలు గాయపడ్డారని వివరించారు. ఇక పొరుగునున్న నంగర్హార్‌లో మృతులతోపాటు- గాయపడిన వారు సంఖ్య భారీగా ఉంటు-ందన్నారు. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని చెప్పారు.

# పార్టీకి ,ఎమ్మెల్సీ పదవికి రాజీనామా?

## అనుచరులతో చర్చిస్తున్న కవిత
## నేడు మీడియా ముందుకు వచ్చే అవకాశం

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):**

బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితను సస్పెంచ్ చేయడంతో ఆమె ఎమ్మెల్సీ పదవితో పాటు, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసే యోచనలో మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు- సమాచారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నారని అనుయాయులు అంటున్నారు. త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యా చరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు.ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్టానం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయక ముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలనే యోచనలో కవిత ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు.లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ లైన్ దాటి అడుగులు వేస్తూ వస్తున్న కల్వకుంట్ల కవిత.. త్వరలోనే కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఇప్పటికే జాగృతిని బలోపేతం చేస్తూ వచ్చిన కవిత.. అదే పేరుతో గానీ.. మరో పేరుతో గానీ కొత్త పార్టీ పెట్టాలని భావిస్తున్నారట. కొత్త పార్టీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహాలు కూడా ప్రారంభించారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ ప్రకటన రావడంతో.. కొత్త పార్టీ వ్యవహారంలో కవిత మరింత స్పీడ్ పెంచ నున్నట్లు తెలుస్తోంది. బుధవారం మీడియా సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# షాంఘైలో అరుదైన సంఘటన

## జిన్‌పింగ్ కుడిభుజం కైక్వీతో మోడీ భేటీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్2(సమయజ్యోతి):**

చైనా కమ్యునిస్టు పార్టీలో కఠినమైన వ్యక్తి. పేరున్న కైక్వీ ప్రధాని మోడీతో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాని మోదీ చైనా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వయంగా కైక్వీని రంగంలోకి దింపారు. భారత ప్రధానితో ఇరుదేశాల సంబంధాలపై చర్చించాలని సూచించారు. ప్రధాని మోదీ,కైక్వీ మధ్య దాదాపు 45 నిమిషాలపాటు సమావేశం జరగడం తింజాయన్ దౌత్యవర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. ఈ సందర్భంగా ప్రధాని తన ఆలోచనలను ఆయనతో పంచుకొన్నారు. ఎందుకంటే కైక్వీకి నవ్వడమే తెలియదట. అంటే అంత సీరియస్‌గా ఉండే వ్యక్తి మోడీ చర్చలు జరపడం నిజంగా ఓ శుభపరిణామం. అతడు అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు కుడిభుజం అని చైనా కమ్యూనిస్ట్ పార్టీ వర్గాలు చెబుతుంటాయి. పార్టీలో పలు కీలక పదవులను ఆయన నిర్వహిస్తున్నారు. బీజింగ్‌లోని విదేశీ దౌత్యవేత్తలు ఆయనతో భేటీ కావడానికి ఆసక్తి చూపినా.. చాలావరకు ఆయన వాటికి దూరంగా ఉంటారు. కానీ, ఇటీవల ఎస్‌సీవోలో పాల్గొన్న ఏ దేశ నాయకుడినీ ఆయన బహిరంగంగా కలవలేదు. కానీ, మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీకి మాత్రం హాజరయ్యారు. ఇరుదేశాల సంబంధాలు వేగంగా సాధారణ స్థితికి చేరడానికి ఈ భేటీ- దోహదపడుతుందని నమ్ముతున్నారు. చైనాలోని భారత వ్యతిరేక వర్గాలకు ఈ భేటీ- బలమైన సంకేతాలు పంపినట్లు భావిస్తున్నారు. కైక్వీ ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్‌లో ఫస్ట్ ర్యాంకింగ్ హోదా, పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. అన్నింటికీ మించి జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు. ఆయనకు చీఫ్ ఆఫ్ స్టాఫ్. మావో యుగం తర్వాత ఈ రెండు పదవులు ఏకకాలంలో చేపట్టిన వ్యక్తి ఆయనే. చైనాలోని అధికార క్రమంలో ఐదో స్థానంలో ఉన్నారు. ఫుజియాన్ ప్రావిన్స్‌కు చెందిన కై, షీ జిన్‌పింగ్ ను 1980ల్లో తొలిసారి కలిశారు. ప్రస్తుతం ర్యాంకులు ఎలాఉన్నా.. చైనా ప్రీమియర్ లి క్వియాంగ్‌తో సమానంగా ఆయన మాట చెల్లుబాటవుతుంది. పార్టీలో తెలివైన వ్యక్తిగా.. అందుబాటులో ఉండే నేతగా ఆయనకు పేరుంది. గతంలో సోషల్ మీడియాలో ఆయనకు కోటి మంది ఫాలోవర్లు ఉండేవారు. జిన్‌పింగ్ అధ్యక్ష పదవి చేపట్టాక దానిని ఆయన పక్కనపెట్టారు. దీంతోపాటు- ఆయన బయట కనిపించడం కూడా అరుదుగా మారింది. ఆ తర్వాత చాలా వేగంగా పోలిట్ బ్యూరోలోకి వెళ్లారు. జిన్‌పింగ్‌ను బహిరంగానే మావోతో పోల్చిన తొలి నాయకుడు ఆయనే. అలాంటి వ్యక్తి అనూహ్యంగా భారత ప్రధాని మోడీతో సమావేశం కావడం భవిష్యత్ బంధానికి ప్రేరణగా చెబుతున్నారు. ఇది భారత, చైనా సంబంధాలను బలోపేతం చేస్తుందని కూడా అంటున్నారు.

# విదేశీయులపై కేంద్రం కఠిన వైఖరి..

## నేర చరిత్ర ఉంటే దేశంలోకి నో ఎంట్రీ!

- గతంలో నేరాలకు పాల్పడిన విదేశీయుల రీఎంట్రీపై నిషేధం
- వారి కోసం ప్రత్యేక నిర్బంధ శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం
- సరిహద్దుల్లో అక్రమ వలసదారులను అడ్డుకోవాలని సూచన
- పాక్, చైనా, అఫ్ఘనిస్థాన్ దేశస్థులకు కొన్ని ప్రాంతాల్లో ప్రవేశం బంద్
- భారత్‌లో పనిచేసే విదేశీ ఉద్యోగులకు సైతం కొత్త షరతులు

దేశ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో గతంలో నేరాలకు పాల్పడి, దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న విదేశీయులు తిరిగి దేశంలోకి ప్రవేశించకుండా కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది.గతంలో భారత్‌కు వచ్చి గూఢచర్యం, ఉగ్రవాద కార్యకలాపాలు, హత్యలు, అత్యాచారాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడి దోషులుగా తేలిన విదేశీ పౌరులను గుర్తించి, వారిని మళ్లీ దేశంలోకి అడుగుపెట్టనీయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని హోంశాఖ స్పష్టం చేసింది.

# 5వేలమంది విఆర్‌వోలకు నియామక పత్రాలు

## 5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి)**

నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు- చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు-చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. టెలికా÷-ఫరెన్స్‌లో రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

2లో



# వినాయకుని ఆకృతిలో విద్యార్థులు...

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ



వినాయకుని నవరాత్రిలు వస్తే చాలు పిల్లల్లో, పెద్దల్లో ఎక్కడలేని ఆనందం... భక్తి పారవశ్యంతో తన్మయత్వం చెందుతారు. నవరాత్రులు ముగిసి నిమజ్జనం కు గణేషులు తరలివెడుతుంటే చిన్నపిల్లలు వెక్కి వెక్కి ఏడుస్తుంటారు. అటు పిల్లలకు ఇటు పెద్దలకు ఆధ్యాత్మిక భావనను రగిలించే గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలోని మదర్ తెరిసా, శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ విద్యార్థులు వినాయకుని ఆకృతిలో కూర్చొని తమ విన్యాసాల ద్వారా ఆ గణనాథునికి తమ అనురాగాన్ని చాటుకున్నారు. ప్రతి సందర్భాన్ని వైవిధ్యంగా తమ విన్యాసాలను అందించే మదర్ తెరిసా, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ విద్యార్థులను కరస్పాండెంట్ కే రామలక్ష్మి అభినందించారు. అనంతరం బాల్కొండలోని మిత్ర యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న నవరాత్రులను పురస్కరించుకుని మదర్ తెరిసా, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ కరస్పాండెంట్ కె రామలక్ష్మి - సుబ్బారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అమరవీరుల ఆశయాలు కొనసాగించాలి

సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ

స్వేచ్ఛా స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో తెలంగాణా సాయుధ పోరాటానికి ప్రత్యేక గుర్తింపు ఉందని నాన్ పొలిటికల్ జేఏ సి అధ్యక్షులు డా సిరికొండ శ్రీనివాస చారి అన్నారు అమరవీర్ల సంస్మరణ దినం సందర్భంగా పలు ఉద్యమ సంఘాలు రచయితల సంఘాలు అమరవీరులకు పూల మాలలతో నివాళులు అర్పించారు అనంతరం శ్రీనివాస చారి సీనియర్ జర్నలిస్టు రేపాల నర్సింహ రాములు మాటాడుతూ హనుమ కొండ జిల్లా పరకాల లో జరిగిన పోరాటం చరిత్ర పుటల్లో స్థానం సంపాదించుకుందని మరో జలియన్ వాలా బాగ్ పోరాటం గా చరిత్ర పుట ల్లోనూ పరకాల పేరు తెచ్చుకుందని అన్నారు సాతంత్ర్యాన్ని కాంక్షించి అమరులైన యోధుల పోరాటానికి సాక్ష్యం అమరధామం అని మరో జలియన్‌వాలాబాగ్ ఘటనగా చరిత్రలో నిలిచిపోయిన పరకాల ఊచకోత ఘటన సరిగ్గా 78 ఏళ్ల క్రితం జరిగుందని అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసు కున్నారు అమరవీర్ల ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని పాఠ్య పుస్తకాల్లో అమరధామం చరిత్రని పొందు పరచాలని అమరధామం ని మరింతగా అభివృద్ధి చేయాలని నేటి తరం విద్యార్థులు అమరధామం గూర్చి తెలుసుకోవాలనిఅన్నారు ఈ కార్యక్రమంలోతెలంగాణసామాజిక రచయితల సంఘంరాష్ట్రఅధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి ఎడ్లసుధాకర్ బూచి ప్రభాకర్ రెడ్డి రేగూరిరాఘవ రెడ్డి మాడుగులపాపి రెడ్డి జగతి పాల్గొన్నారు



# డిఎం అండ్ హెచ్వో లో వైద్యుల నియమాకాలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యములో జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో ఒప్పంద పద్ధతిలో గైనకాలజిస్ట్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ఈనెల 5 లోగా రాజన్న సిరిసిల్ల జిల్లా డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లుగా ప్రకటించారు. వేతనము 50 వేలు ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాల కొరకు జిల్లా అధికారిక వెబ్ సైట్ (%http://rajannasircilla.telangana.gov.in%) ను సందర్శించాలి.

# ఆర్పిఐ (ఏ) జిల్లా అధ్యక్షునిగా రహిమత్ ఖాన్ ఎన్నిక

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

మందమర్రి ప్రెస్ క్లబ్ లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) పార్టీ మంచిర్యాల్ జిల్లా అధ్యక్షునిగా మందమర్రి యాపల్ ప్రాంతానికి చెందిన ఎండి రహిమత్ ఖాన్, కార్యదర్శిగా కాసిపేట కోమటి చేనుకు చెందిన దర్శనాల వెంకటస్వామి లను నియమిస్తూ నియమక పత్రాలను అందించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతి నాయకుడు ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని అదేవిధంగా అధికారులు ప్రజలతో తప్పుగా దురుసుగా ప్రవర్తిస్తే అధికారులని నిలదీయాలని స్థానిక సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల దృష్టికి తీసుకెల్లాలని సమస్యలపై ప్రజాల పక్షాన నిలబడి పోరాడుతూ ప్రజల్లో ఉండాలని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలం, గ్రామాలల్లో కమిటీలు వేయాలని స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు నాయకులు సిద్దం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇంచార్జీ పులిపాక శ్రీనివాస్, ఎండి యాకుబ్, మామిడిపెల్లి ప్రకాశ్, దర్శనాల వెంకటస్వామి, లక్కాకుల శ్రీనివాస్, భారతపు తిరుపతి,చక్రపాణి, కన్నూరి క్రిష్ణ, దుర్గం సతీష్ లు పాల్గొన్నారు.




# యూరియా సరఫరా కోసం సిపిఐ నిరసన

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రైతులకు యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి గుంటి వేణు అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళ వారం నిరసన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ప్రతి రోజు యూరియా కోసం పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించాలని ఆందోళన వ్యక్తపరిచారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మంత్రి చంద్రన్న, మిద్దె నరసన్న, అనవేని బూదన్న, నీరెడ్డి బాలయ్య, చికోటి రాజు, కంచం కిషన్, అనలేని రాజు, అనంతుల రాజు, నీరటి ఎల్లయ్య, వీళ్ళ బాబు, గిస దేవయ్య, కుర్ర మహేష్, మార్పాక చంద్రం, ధ్యానమేని మల్లేష్, సత్యం, శీను, అన్నవేని నాంపల్లి, రాగం రాజు, రజాక్, కరీం, ఆశిక్, బొబ్బిలి దేవరాజు, ఈగ దేవరాజు, అనవేని పరుశరాములు, మాచర్ల శ్రీనివాస్ర మనవేణి రాజు, పాక నర్సయ్య పాల్గొన్నారు




# మర్కజ్ కమిటీ అధ్యక్షుడిగా మహామూద్ అలీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆర్మూర్ మర్కజ్ కమిటీ నూతన అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహామూద్ ఆలీ ఎంపిక అయ్యారు. వారిని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.



# సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలని, అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం లోని అన్ని తరగతి గదులు, వంటగదిని స్వయంగా తిరిగి పరిశీలించారు.

## పాఠాలు బోధిస్తూ...ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి..

7,8,9,10 తరగతులలోని విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు హిందీ టెక్స్ట్ బుక్ లోని పాఠ్యాంశాన్ని చదవలేకపోవడం గమనించి టీచర్ పై అసహనం వ్యక్తం చేశారు

భవనం పైకప్పు లీకేజీ కాకుండా మరమ్మత్తు చేయించాలి విద్యాలయం గదుల్లోకి దోమలు, పురుగులు, పాములు రాకుండా కిటికీలను రిపేర్, మెష్ లు ఏర్పాటు చేయించాలని, వాటర్ లీకేజీలు, బిల్డింగ్ మీద నీరు నిల్వకాకుండా రూఫ్ లీకేజీ కాకుండా మరమ్మత్తు (వాటర్ ప్రూఫ్ఫింగ్) చేయించాలని అధికారులకు సూచించారు. విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు.

## 15 రోజుల్లో మళ్లీ వస్తా..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.



విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు. మరో 15 రోజుల్లో విద్యాలయానికి మళ్లీ వస్తానని, తనిఖీ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ, సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మానేరులో గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి, పశువుల యజమానులకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సాయం..

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది. అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను పంపిణీ చేసింది.

## ఆర్థిక సహాయం అందించి.. భరోసా కల్పించి..

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మీకి రూ. ఐదు లక్షల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు.

## పశువుల యజమానులకు...

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్ కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు రూ. లక్ష, ప్రవీణ్ గౌడ్ కు రూ. 50 వేల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ, సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, జిల్లా



పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడే వాళ్ళం కాదు

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 02 బజార్ హత్నూర్ బోథ్

బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎం పి పి తుల శ్రీనివాస్ మాట్లాడుతూ కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలను ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు బోథ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలుపుతున్న తరుణంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. పోలీసు మిత్రులారా మీ డ్యూటీ మీరు సక్రమంగా చేయండి రాజకీయ నాయకుల ఒత్తిడికి లోబడి మా హక్కులను కాలరాస్తే ఖబడ్దార్ రానున్నది మా ప్రభుత్వం పింక్ బుక్ లో మీ పేర్లు ఎక్కితే బాగోదు.. అద్భుతమైన కాళేశ్వరం లక్షల ఎకరాలకు నీరు అందిస్తే దాన్ని కడుపు మంటగా ఎత్తుకొని కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు దుష్ప్రచారాలకు వత్తాసు పలకకండి రైతులకు న్యాయం జరిగేలా సహకరించండి అని పేర్కొన్నారు



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# షాంఘై సదస్సులో దౌత్య విజయం !

షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్షంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు- పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చ్యూనిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు. ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్‌ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది.

# జిల్లా వ్యాప్తంగా ఈ నెల 30 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు.

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ.

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా,జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా,ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా,జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణ భంగం కాకుండా,సవ్యంగా కొనసాగించడానికి సెప్టెంబర్ 30వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు,ఊరేగింపులు,ధర్నాలు,బహిరంగ సభలు,ప్రజలు గుమి గూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు .నిషేధిత ఆయుధాలు,కత్తులు, కర్రలు,దుడ్డు కర్రలు, తుపాకులు,పేలుడు పదార్థాలు, దురు ద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు.ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు,జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు,డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు.ప్రచార రథాలు,మైకులు,తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించ బడ్డాయని సూచించారు.చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్షకు అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు.ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు.నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



# గణేష్ నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించుకోవాలి ఎస్పీ అఖిల్ మహాజన్

**సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్ :**

తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించిన వినాయకుడిని ఆనందంగా, నృత్యాలు పాటలు చప్పుల్ల మధ్య శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ హనుమాన్ నగర్ లోని సార్వజనిక్ గణేష్ ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి గణేష్ ఉత్సవ కమిటీకి పలు సూచనలు చేశారు. అనంతరం మండపం వద్ద చిన్నారులతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఆయన వెంట ఏ ఎస్ పి కాజల్, ఇచ్చోడ సిఐ బండారి రాజు, ఎస్సై శ్రీకాంత్, గణేష్ కమిటీ సభ్యులు చందాపూర్ కైలాష్, ప్రకాష్, శంభు, నరసయ్య, ఆనందం, గంగాధర్, ప్రశాంత్, వెంకటేష్, సందీప్, ఈశ్వర్, విశాల్ శ్యామ్, తిరుపతి తదితరులు ఉన్నారు



# సంతోష్ నగర్ వినాయక మండపం వద్ద భక్తులకు అల్పాహారం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పట్నంలోని సంతోష్ నగర్ వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి.మంగళవారం రాత్రి కూరగాయల కోరి రాయప్ప కుటుంబ సభ్యులు భక్తులకు అల్పహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్, నరేష్, రాము, సాయి,సూరి, నారి, భాస్కర్, శివ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

## -పరోక్షంగా అమెరికాసుంకాలపై ఘాటు వ్యాఖ్యలు

## -సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్2(సమయజ్యోతి):**

ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమికాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోం దన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవత రించ నుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారత దేశం బలమైన ఆర్థిక పనితీరును కనబ రించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమికండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియో గిస్తు న్నట్లు- ప్రపంచ దేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వర లోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిం దనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ- పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్-ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందిం చారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్‌తోపాటు- 4 - టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ



పనిచేసేలా దీనిని రూపొందించినట్లు- తెలిపారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు- తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమికండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగు తోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమికండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# పశువులను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకువెళ్లవద్దు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో మానేరు ప్రవహించే గ్రామాల రైతులు, పశువుల యజమానులు మూగజీవాలను నీరు పారే ప్రాంతాలకు తీసుకువెళ్ళవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రవాహంతో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్, ఎంపీడీఓ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్ లో 25 మంది విద్యార్థులు ఉండగా, మరో విద్యా వాలంటీర్ ను నియమిచాలని ఆదేశించారు. పిల్లలకు మధ్యాహ్న భోజనంలో భాగంగా గోంగూర పచ్చడి మాత్రమే పెట్టడం కలెక్టర్ గమనించారు. గ్రామంలో పలు కాలనీలలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు, చెత్తాచెదారం ఉండడాన్ని గమనించారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని, పరిశుభ్రంగాస ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి స్కూళ్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. స్కూల్ ఆవరణలో కిచెన్ షెడ్ ను నిర్మించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు.

**వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల లో..**

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు వివరాలు అటెండెన్స్ రిజిస్టర్ ప్రకారం తనిఖీ చేశారు. డిజిటల్ స్కూల్లో విద్యార్థుల సంఖ్య బెంచీల సంఖ్య తరగతి గదుల వివరాలు పలు అంశాలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనిఫామ్ లు విద్యార్థులకు పంపిణీ చేయాలని, కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులోకి తీసుకురావాలని, గ్రీన్ బోర్డులు తరగతి గదుల్లో ఏర్పాటు చేయించాలని, ఆహార పదార్థాలు గ్యాస్ స్టౌ పైనే సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సవేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ మహేష్ బి. గితే

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ మహేష్ బి. గితే పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణ పరిధి కల్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో వికాస్ డిగ్రీ కళాశాల నూతన విద్యార్థులకు స్వాగతం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, చరవాణిలో ఆకట్టుకునే ప్రకటనలు చూసి అత్యాశకు పోయి సైబర్ మోసగాల్లో వలలో చిక్కుకోవద్దన్నారు. విద్యార్థులలో సైబర్ నేరలపై చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని విద్యాసంస్థలలో సైబర్ వారియర్ల చేత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని తెలిపారు. సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని భయపడవద్దని తెలిపారు. విద్యార్థులకు లోన్ యాప్స్, షేర్ మార్కెట్, ఏపీకే ఫైల్స్, కొరియర్, క్రెడిట్ కార్డ్, మ్యాట్రి మోని, లాటరీ గిఫ్ట్, మల్టీ లెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, గిఫ్ట్ ఫ్రాడ్ సోషల్ మీడియా తదితర మోసలపై విద్యార్థులకు జిల్లా సైబర్ సెల్ టీమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ తొలి దశలోనే కట్టడి చేయాలని, ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడికను గమనిస్తూ ఉండాలని తెలిపారు. కళాశాల ఆవరణలో సీనియర్స్-జూనియర్స్ అనే తేడాలు లేకుండా స్నేహపూర్వకంగా చదువు కొనసాగించాలని, ర్యాగింగ్ కు దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పి పిలుపునిచ్చారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు అలవాటుపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో విద్యార్థులు కూడా భాగస్వామ్యం కావాలని, గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని, కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ కృష్ణ, సైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్, కళశాల ప్రిన్సిపాల్ జగన్, కళశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.



# వినాయకుడు సన్నిధానంలో అన్నదానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

జక్రాన్ పల్లి లో హనుమాన్ యూత్ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎండి మాలిక్ సందర్శించారు. కార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షుడు మోచారి రాజేందర్, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సొప్పరి వినోద్, నాయకులు పవన్ కళ్యాణ్, నవీన్, దుబ్బాక సాగర్, పునీష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు



# ఆర్డీవో కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ ధర్నా

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 02.

కళేశ్వరం ప్రాజెక్టుపై కుట్ర పూర్వకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఎంక్వయిరీలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11:30 నిమిషాలకు జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ రాంకిషన్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ పరువు ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజల్లో కేసీఆర్ కున్న బలాన్ని చూసి ఇలాంటి కుట్ర పూరిత ఎంక్వయిరీలు నిర్వహిస్తుందని మండిపడ్డారు.



# పారిశుద్ధ్య సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పిఆర్సి అమలు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో లచ్చాలకు పారిశుద్ధ సిబ్బంది మండల అధ్యక్షులు శ్రీనివాసు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.



# సిబిఐ విచారణ కుట్ర తగదు.. బిఆర్ఎస్ నిరసన ప్రదర్శన

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

సీఎం రేవంత్ రెడ్డి, కాళేశ్వరంపై సిబిఐ విచారణకు అప్పగించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్రావు, పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మాజీ ఎంపీపీ అక్కరాజ్ శ్రీనివాసు, సర్వర్ పాల్గొన్నారు.





# వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నరసింహులు, పట్టణ అధ్యక్షుడు గజ్జలరాజు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్మూర్ లయన్స్ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పుణ్యరాజు 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్స కోసం ఆర్మూర్ లయన్స్ ఆసుపత్రికి పంపించారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్లు చాకులింగం, జీవన్, జోనల్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి, బాల్కొండ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమరచింత లో ఘనంగా మద్దులేశ్వరి ఉత్సవాలు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పట్టణంలోని జగన్ వాడ లో వెలసిన మద్దులేశ్వరి ఉత్సవం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా పద్మశాలియులూ జరుపుకున్నారు.కుల ఆచార సాంప్రదాయ ప్రకారం అమ్మ వారి పట్టు వస్త్రాలను భక్త మార్కండేయ స్వామి దేవాలయం నుండి ఊరేగింపు చేసి అమ్మవారికి దరింపచేశారు.అనంతరం బోనం కుండ తో పాటు అమ్మ వారీని పల్లకి సేవ భక్త మార్కండేయ స్వామి దేవాలయం నుండి మద్దులేశ్వరి దేవాలయం వరకు ఖడ్గాలు పాడుతూ పురవీధుల గుండా తిరుగుతూ దేవాలయంకి చేరి బోనం కుండ సమర్పించారు. అమ్మవారి కి భక్తులు పెద్ద ఎత్తున తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కమిటి అధ్యక్షులు పారుపల్లి సత్యన్న, ఉపాధ్యక్షులు కొంగరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి జన్ను నాగరాజు, కార్యదర్శి గోపి యువజన సేవా సంఘం అధ్యక్షులు పొబ్బతి శ్రీకాంత్, రవి,వంశీ.కృష్ణమూర్తి,వెంకటేష్, శ్రీకాంత్,పెద్దలు దేవరకొండ లచ్చన్న,బాలస్వామి, పారుపల్లి చింతన్న,సిల్వరి రాములు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి ప్రత్యేక పూజలు

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 02 :**


వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా కుంకుమ పూజ నిర్వహించి ప్రసాద వితరణ గావించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. మంగళవారం నాటి పూజలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.



# ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

2030 వరకు సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే 'ఉల్లాస్' లక్ష్యమని బాల్కొండ ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసు, ఎంఈఓ బట్టు రాజేశ్వర్ లు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.నవభారత్ సాక్షరత కార్యక్రమం ప్రధాన పాత్ర సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ లక్ష్యమని అన్నారు. మండలంలో 2563 మంది నిరక్షరాస్యులను గుర్తించినట్లుగా తెలిపారు. దీన్ని ఈనెల 8న ప్రారంభించనున్నట్లు తెలిపారు. బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ పై మండలంలోని 10 గ్రామాల హెచ్ఎంలు, గ్రామైక్య సంఘం సహాయకులకు శిక్షణా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం గంగారం, జిల్లా రిసోర్స్ పర్సన్ బోయడ నర్సయ్య, సిఆర్పి ప్రభాకర్, సుమలత పాల్గొన్నారు,



# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు

## శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ

## అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 02 :**

ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని కలెక్టర్, సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మెడ మార్గాన్ని, బ్రిడ్జి వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించారు. యంచ గోదావరి బ్రిడ్జి తో పాటు, ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న అపశ్రుతి జరగకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయక బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్, సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్, సీ.పీ సమాలోచనలు జరిపారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు



కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మస్తాన్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# 108 నైవేద్యాలతో గణపతికి నివేదన

**సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ**

హన్మకొండ జిల్లా గోపాల్ పూర్ అరుణోదయ కాలనీ లో కొలువు అయిన పృధ్వీ గణపతి పూజలు ప్రతి రోజు కన్నుల పండువల జరిగుతున్నాయి అరుణోదయ కాలనీ కి చెందిన మహిళలు భక్తి ప్రపత్తులతోవినాయకుడికి 108 నైవేద్యాలు పెట్టి తమ భక్తిని చాటుకున్నారు పూజా కార్యక్రమం అనంతరం ప్రతీ ఒక్కరు నైవేద్యాలను స్వీకరించారు 55 56 డివిజన్ ల కార్పొరేటర్స్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు సిరంగి సునీల్ కుమార్ లు పాల్గొని గణపతి నవ రాత్రులు అంగ రంగ వైభవంగా అరుణోధయ కాలనీ వాసులు పది ఏళ్ల నుండి జరుపుకోవడం అభినందనీయం అన్నారు కాలనీ అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు కార్పొరేటర్స్ ను గణపతి నవరాత్రుల కమిటీ సన్మానించారు హెూమం కుంకుమ పూజ కూడా నిర్వహించారు గణపతి నవరాత్రి కమిటీ కార్యవర్గం సమిష్టిగా ఉండి వినాయకుడి పూజలో పాలుపంచుకుంటున్నారు అరుణోదయ వెల్ఫేర్ కమిటీ కూడా వినాయక పూజలో భాగస్వాములు అవుతూ గణపతి నవరాత్రులు విజయవంతం కి కృషి చేస్తున్నారు



# వరద బాధితులకు.. కాంగ్రెస్ 50 క్వింటాళ్ల బియ్యం వితరణ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆర్మూరు నియోజకవర్గము కొందూర్, వాడి గ్రామాల వరద బాధితులకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సూచన మేరకు నియోజకవర్గ, అంకాపూర్, సిరికొండ మండల కాంగ్రెస్ నాయకులు కలిసి, 50 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్ రెడ్డి, సిరికొండ మండల అధ్యక్షుడు రవి, నాయకులు గంగారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అమృతరావ్, త్రివేణి సీడ్స్ యాజమాని సల్ల నర్సారెడ్డి, హిమాలయ సీడ్స్ మల్లేష్, ముకీమ్, ఇందిరమ్మా కమిటీ మెంబెర్స్ మోహన్, గోపాల్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 02 బజార్ హత్నూర్**

సిరికొండ మండలం కేంద్రం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి నివాళులు పూల మాల వేసి నివాళు అర్పించారు వైస్సార్ అమర్ హే దిగవంత, రైతు బాంధవుడు, మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా"వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ చైర్మన్ ఏం డి రంజాన్, గుడిహత్నూర్ అధ్యక్షులు కరుణాకర్ , మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, ఆత్మ డైరెక్టర్ జింక మల్లేష్ సీనియర్ నాయకులు షేక్ ఇమామ్, కంచం లక్ష్మణ్, ఏం డి రసిద్, జెల్ల సతీష్, ప్రవీణ్, పరమేశ్వర్, లక్ష్మన్న, హైదర్, మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నూతన విద్యాశాఖ అధికారి

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 02.**

జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి. భోజన్న, మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన డిఈఓ కు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన విద్యాశాఖ అధికారిగా తన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని, జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో డిఈఓ తో పాటు విద్యాశాఖ అధికారులు ఉన్నారు.



# వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు మంగళవారం జిల్లా కేంద్రం లోని ఖానాపూర్ (ప్రారంభ స్థానం),వినాయక్ చౌక్,అంబేద్కర్ చౌక్,ఠాకూర్ హోటల్,చాందా(టి),పెన్ గంగా నది ని పరిశీలించారు.పబ్లిక్ సేఫ్టీ,ట్రాఫిక్ నియంత్రణ,నిమజ్జన ఘాట్ల వద్ద శుభ్రత,వాహనాల రాకపోకలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అధికారులతో కలిసి వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు.జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా,భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే బ్రిడ్జి వరకు గల మార్గాన్ని కలెక్టర్,ఎస్పీ నిశితంగా పరిశీలన జరిపారు.అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్,ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని,తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు.ఈ నేపధ్యంలో ఏకధాటిగా భారీ వర్షాలు కురుస్తున్నాయని,పెన్ గంగ బ్రిడ్జ్ వద్ద నది ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని,తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని,జనరేటర్,అంబులెన్సు,మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నిమజ్జనోత్సవం లో ఏ చిన్న అపశ్రుతి జరగకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని



సూచించారు.ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా,నీటిలో మునిగి గల్లంతు కావడం,రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.పోలీస్,ఫైర్,ఆర్ అండ్ బీ,ట్రాన్స్కో,పంచాయతీరాజ్,ఫిషరీస్,రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు.పోలీసు శాఖ సిబ్బంది తో సమన్వయం చేసుకుని,వారి సూచనలు పాటిస్తూ,నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు.కలెక్టర్ వెంట డీఎస్పీ జీవన్ రెడ్డి,ఆర్డీఓ స్రవంతి,ఆదిలాబాద్ జైనథ్,బోరజ్ తాసిల్దారులు,మున్సిపల్ కమిషనర,ఆర్ అండ్ బీ,అగ్నిమాపక,ఫిషరీస్,పంచాయతీరాజ్,రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# మూడు రోజులలో మూడు సార్లు ఉప్పొంగిన మోర్కండి వాగు

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 02 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని మోర్కండి వాగు గత మూడు రోజులుగా వర్షానికి మూడు సార్లు వాగు ఉప్పొంగి ప్రవహించడంతో రాక పోకల అంతరాయం ఏర్పాడుతుంది అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆదిలాబాద్ నుండి అడెల్లి పోచమ్మ ఆలయం వెళ్లే ప్రధాన రహదారి లో ఈ వాగు ఉంది ఈ రహదారి నిర్మాణం మద్య ఆగిపోయింది అటవీశాఖ అధికారులు అనుమతుల కారణంగా అగిందని గుత్తేదారు అంటున్నారు పాలకులు స్పందించి తక్షణమే వంతెన నిర్మించి తమ బాధలు తీర్చగలరని గ్రామస్తులు పేర్కొన్నారు



# చిరస్మనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అమరచింత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మండల అధ్యక్షుడు కొత్త గౌని మహేందర్ రెడ్డి అన్నారు. వైయస్ రాజశేఖర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి దేశానికి ఆదర్శవంతమైన పాలన అందించాలని అన్నారు. ప్రజా సంక్షేమే లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమం రెండిటిని సమన్వయం పరుస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల జీవితాల%శ్రీశీ% వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోసిరి గారి విష్ణు, ఎస్.శ్యాం కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హనుమంతు నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కారేడి లక్ష్మి కాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పి. తిరుమలేష్, ఎన్ ఎస్ యు ఐ మండలాధ్యక్షుడు హరీష్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తౌఫిక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, మాలే గౌండ్ల రాకేష్ గౌడ్, వీరేష్ గౌడ్ కన్న, నరేష్ యాదవ్, పాషా, భగవంతు రెడ్డి, నల్లారెడ్డి,వెంకట్ రెడ్డి, బాలరాజు, సుధాకర్ తో పాటు పాల్గొన్నారు



# పాఠశాలను సందర్శించిన డీఈవో, పూర్వ విద్యార్థి భోజన్న

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 02.**

జిల్లా విద్యాశాఖాధికారి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రథమంగా తాను ఓనమాలు నేర్చుకున్న మంజులాపూర్ ఉన్నత పాఠశాలను సందర్శించి బాల్యపు మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు నిర్మల్ జిల్లా నూతన జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న. పాఠశాలలోని తరగతి గదులను కలియ తిరుగుతూ తాను కూర్చొని చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ మరియు ఉపాధ్యాయ బృందం బొకే ఇచ్చి శాలువాతో ఆయనను సన్మానించారు.తదనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు మీ లాగే కూర్చొని కష్టపడి చదివి ఈ రోజు జిల్లా విద్యాశాఖాధికారి గా మీ ముందు నిలబడానని చెప్పినారు. మీరు కూడా నాలాగే చదువుకొని ఉన్నత స్థాయి కి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, సంతోష్, రాజేందర్, సురేందర్, మసియుద్దీన్, ఆశా కిరణ్, విద్యారాణి, సునీత పాల్గొన్నారు.



# 30 లక్షల భూగర్భ మురుగునీటి పనులకు శంకుస్థాపన కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

30 లక్షల రూపాయల భూగర్భ మురుగు నీటి పనులకు మంగళవారం శంకుస్థాపన చేసినట్లు రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పానగేష్ తెలియచేశారు డివిజన్ లోని సాయి జ్యోతినగర్ కాలనీ రోడ్ నెంబర్ 7, 8 లలో భూగర్భ మురుగునీటి సమస్య ఉందని గుర్తించి గతంలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపిన కార్పొరేటర్ హామీ ఇచ్చిన మేరకు మంగళవారం శంకుస్థాపన చేసినట్లు తెలిపారు జలమండలి మేనేజర్ లోకేష్ సిబ్బంది నాయక్ కాలనీ అధ్యక్షులు అశ్విన్ గౌడ్ వెంకట్ రెడ్డి కాలనీ వాసులతో కలసి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు కాలనీ లో మిగిలిన అన్ని పనులను దశలా వారీగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు డ్రైనేజీ పనుల అనంతరం సీసీ రోడ్ పనులను కూడా పూర్తి చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు సత్తయ్య గౌడ్ రాజానర్సింహా బలరాం ప్రసాద్ శేఖర్ రెడ్డి మురళి రెడ్డి శ్రీనివాస్ మోహన్ ఆర్వి రాజు బేగరి పెంటయ్య జహంగీర్ నీలి రాజు తదితరులు పాల్గొన్నారు



# మా గ్రామానికి రోడ్డు మరమ్మతులు చేయించాలి

## ఎంపీ డీకే అరుణ ను కలిసి

## వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా**

మండలలోని చేగుంట నుండి అయినా పూర్ గ్రామానికి వెళ్లాలంటే చేగుంట రైల్వే అండర్ బ్రిడ్జి కింద నుండి గ్రామానికి వెళ్లాలి. అండర్ బ్రిడ్జి కింద వర్షాకాలం వస్తే చాలు 2నుండి 3ఫీట్ల వరకు నీళ్లు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. మా గ్రామానికి వెళ్లాలన్నా రావాలన్నా ఇదే ప్రధాన దారి రాత్రి వేళలో గ్రామంలోని అత్యవసరంగా ఆసుపత్రులకు టూ వీలర్ పై వెళ్లాలంటే కారులో వెళ్లాలంటే కూడా భయపడుతుంటారు. రాత్రి వేళల్లో నీళ్లల్లో పడిపోయి ప్రమాదానికి గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ రైల్వే బ్రిడ్జి కింద రోడ్డును బాగు చేయించాలని ప్రతి సంవత్సరం మండల అధికారులకు జిల్లా అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసిన కూడా అధికారులు ఎవరూ స్పందించలేదు. ఈరోడ్డు విషయంపై మంగళవారం మహబూబ్ నగర్ పార్లమెంటు నాయకురాలు డీకే అరుణ ను అయిన పూర్ గ్రామస్తులు నరసింహారెడ్డి, బసిరెడ్డి మరియు బీజేపీ మండల అధ్యక్షుడు నల్లె నర్సప్ప కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి కింద నీరు నిలవకుండా రోడ్డు మరమ్మతుల పనులు చేయించాలని కోరారు.



# ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన

## ఆర్.బి.ఐ విడ్స్ కౌన్సిలర్ వెంకటేష్ ఆధ్వర్యంలో....

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా**

మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామంలో మంగళవారం ఆర్బీఐ విడ్స్ కౌన్సిలర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన నిర్వహించడం జరిగింది. అనంతరం కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రధానమంత్రి జీవన జ్యోతి పథకం, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు సైబర్ మోసాల పైన అవగాహన కల్పించడం జరిగింది. అలాగే గ్రామస్తులు ఇన్సూరెన్స్లను చేయించుకోవడం జరిగింది. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామ పంచాయితీ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివరాజ్, మహాదేవ్,బ్యాంక్ ఎంప్లాయ్ వేణు, కౌన్సిలర్ చాంద్ సుల్తానా, నాయకులు శ్రీనివాస్, ఆనంద్ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగింది.



# ప్రకృతిలో మమేకమయ్యే పండుగ వినాయక చవితి

## భక్తుశ్రద్ధలతో భక్తులు పూజలు...

సమయజ్యోతి న్యూస్ కృష్ణ....నారాయణ పేట జిల్లా

మండల కేంద్రంలోని గుడెబల్లూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 7వ రోజు సందర్భంగా గణనాధునికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పసిడి పంటలు పండాలని అలాగే ఆయురారోగ్యాలతో, సుఖశాంతాలతో ప్రజలందరూ ఉండాలని భక్తులు గణనాథుని కోరుకున్నారు.ఈ పూజ కార్యక్రమంలో భక్తులు వెంకటేష్, ఆంజనేయులు, జిందప్ప, నరేష్, జంబయ్య, శ్రీనివాస్, జగదీశ్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ శిక్షణ తరగతులు కరపత్రం విడుదల

## బహుజన సమాజ్ పార్టీ నాయకులు....

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా

బహుజన సమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రం విడుదల చేశారు.మక్తల్ లో ఆగస్టు 7న ఆదివారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాజకీయ శిక్షణ తరగతులు కార్యక్రమానికి బహుజన నాయకులు హాజరుకావాలని అన్నారు.మక్తల్ పట్టణ అధ్యక్షుడు కెవి నరసింహ మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతులకు బహుజన వాదం తెలిసిన ప్రతి ఒక్కరు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఇన్చార్జి పాలెం వెంకటయ్య, కోశాధికారి నేరటి మల్లికార్జున్, కృష్ణ మండల అధ్యక్షుడు చేగుంట మారెప్ప,మక్తల్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, మక్తల్ మండల అధ్యక్షుడు భీమేష్,చేగుంట బసవరాజ్, వెంకటేష్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన ఇంజనీరింగ్ యువత.. శిక్షణకు దరఖాస్తు చేయాలి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా గిరిజన యువత, సెంటర్ ఫర్ నానో సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు నుండి 2023-24 సంవత్సరంలో గిరిజన పరిశోధన సమాచారం, విద్య, కమ్యూనికేషన్, ఈవెంట్స్ (%TRI-ECE%) "సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ అండ్ క్యారెక్టరైజేషన్ శిక్షణ"కు దరఖాస్తు చేయాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు ఆన్లైన్ వెబ్ పేజీ %https://www.cense.Ilsc.ac.in%/. లో లాగిన్ అయి దరఖాస్తు చేయాలి. కోర్సుల వివరాలు నానో సైన్స్ అండ్ టెక్నాలజీపై ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఆన్లైన్, యూజీ ఇంజనీరింగ్ లేదా ఎంఎస్సీ, నానో సైన్స్ అండ్ టెక్నాలజీపై అధునాతన కార్యక్రమం ఆన్లైన్ంఆఫ్లైన్, అండర్ గ్రాడ్యుయేషన్ ఇంజనీరింగ్ లేదా ఎమ్మెస్సీం ఫౌండేషన్ ప్రోగ్రామ్లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం లో

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

వైఎస్ఆర్ సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్ అన్నారు.మంగళవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం లో వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి,ఆయన సేవలను స్మరించుకున్నారు.వైఎస్ఆర్ ప్రజల కోసం చేసిన త్యాగాలు,సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజల జీవితాల్లో అనుసంధానమై ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.వైఎస్ఆర్ పాలన సామాన్యుడికి ఒక ఆశగా నిలిచిందన్నారు.ఆరోగ్యశ్రీ నుంచి ఫీజు రీయింబర్స్మెంట్ వరకు ఎన్నో పథకాల ద్వారా లక్షలాది మందికి లబ్ది చేకూర్చారన్నారు.ఆదిలాబాద్ లో రిమ్స్,మత్తడివాగు లాంటి ప్రాజెక్టు లు ఆయన పుణ్యమే అన్నారు.వైఎస్ఆర్ ఆశయాలే తమకు మార్గదర్శకమని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిగంబర్ రావు పాటిల్,గిమ్మ సంతోష్,సుధాకర్ గౌడ్,ముహమ్మద్ రఫీక్,రాంరెడ్డి,అజయ్,సాహెబ్ రావు,లింగన్న,ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల భద్రత పోక్సో చట్టం పై ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం

## పాల్గొన్న జిల్లా సెషన్స్ జడ్జి కే.ప్రభాకర్ రావు,జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

పిల్లల భద్రత పోక్సో చట్టం - 2012 పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించే నిమిత్తం,మహిళా,శిశు ,వికలాంగులు,సీనియర్ సిటిజన్ల సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో "రైజింగ్ 2047" కార్యక్రమం సెప్టెంబర్ 2,3 %-% 2025 తేదీలలో రెండు రోజుల అవగాహన కార్యక్రమం డబ్ల్యు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది.మంగళవారం రోజు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సెషన్స్ జడ్జి కె.ప్రభాకర రావు,జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అవగాహన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యా శాఖ అధికారులు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిల్లల రక్షణ,పోక్సో చట్టంలోని ప్రధాన అంశాలు,ఉపాధ్యాయుల బాధ్యతలు వంటి అంశాలపై మేధో సమాలోచనలు నిర్వహించడం జరిగింది.జిల్లా సెషన్స్ జడ్జి మాట్లాడుతూ చట్టాల పై అవగాహన కల్పించేందుకే ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని 2012 చట్టం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఎన్ని చట్టాలు వచ్చిన మనషుల ఆలోచనలో మార్పు రానంతవరకు ఎన్ని చట్టాలు వచ్చిన వృధా అన్నారు.ప్రతి ఒక్కరూ చట్టాలను తెలుసుకోవాలని,ఉపాధ్యాయులు విద్యార్థులను మీ పిల్లలుగా భావించి బాల్యాన్ని కాపాడాలని అన్నారు.విద్యా సంస్థలన్నీ పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,ఏవైనా అనుమానాస్పద సంఘటనలు వెలుగులోకి వస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ లు మాట్లాడుతూ పిల్లల భద్రత కోసం పోక్సో చట్టం - 2012 పై అవగాహన అవసరమని పిల్లలపై లైంగిక నేరాలను నివారించేందుకు రూపొందించబడిన పోక్సో చట్టం - 2012 (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్) పై ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,బాలల సంరక్షణలో ఉన్న ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ సందర్భంగా అధికారులతో పాటు న్యాయ నిపుణులు పోక్సో చట్టంలోని ముఖ్యమైన సెక్షన్లు,శిక్షలు,బాధితులను సంరక్షించే విధానాలు వంటి అంశాలను వివరించారు.18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక వేధింపులు,దాడులు,అసభ్య ప్రవర్తనలకు కఠిన శిక్షలు,బాధితుల గోప్యతకు పూర్తి భరోసా కల్పిస్తారని,బాధితుల పై మానసిక ఒత్తిడి లేకుండా విచారణ మరియు




న్యాయ ప్రక్రియ జరుగుతుందన్నారు.తల్లి లేదా మహిళా అధికారిని సమక్షంలో మౌఖిక సమాచారం నమోదు చూస్తారని,ఈ చట్టంపై ప్రతి పాఠశాల,విద్యా సంస్థ,బాల సంరక్షణ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.పోక్సో చట్టం అనేది బాలల హక్కులను పరిరక్షించేందుకు చాలా కీలకమైన చట్టమని,ప్రతి ఒక్కరికి దీనిపై అవగాహన ఉండాలన్నారు.శిక్షల విషయంలో ఇది చాలా గంభీరంగా ఉంటుందని,బాలల భవిష్యత్తును కాపాడడం మన బాధ్యతని,ప్రతి విద్యాసంస్థలో బాలల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఏవైనా అనుమానాస్పద సంఘటనలు జరిగినపుడు వెంటనే చైల్డ్ లైన్ (1098) లేదా పోలీసులకు సమాచారంఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,డిడబ్ల్యూఓ మిల్కా,డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 02.

లక్ష్మణచందా మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. తీర్పెల్లి వాగు బ్రిడ్జి, చామన్ పల్లి వాగు బ్రిడ్జిలను పరిశీలించారు. వరద ఉధృతి వల్ల వాగుపై నుండి నీరు రావడంతో రాకపోకలకు, చుట్టుపక్కల పొలాలు ముంపుకు గురవుతున్నాయని తెలపడంతో అధికారులను ఆదేశించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.లక్ష్మణ్ చందా మండలంలోని చింతల్ చందా గ్రామంలో వరధ ల కారణంగా ముంపుకు గురైన పంట పొలాలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పంట నష్ట పరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, ముత్యం రెడ్డి, భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, ముత్యం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేష్, లక్ష్మణ్, వెంకట్ రెడ్డి తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.నిర్మల్ నియోజకవర్గంలో గ్రాంట్ ద్వారా కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజ్ ల అభివృద్ధికి 5 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు బీజేఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లోని %బాజ% కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణానికి ఈ నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. నియోజకవర్గంలో నిర్మల్ రూరల్ మండలంలో న్యూ పోచంపాడ్ , అనంతపేట, కౌట్ల కే, భాగ్యనగర్, సారంగాపూర్ మండలంలో గోడిసెర, కంకేట, నారాయణపల్లె, వైకుంఠపూర్, వంజర్, నేతాజీ నగర్, లక్ష్మణచందా మండలంలో బోరెగావ్, కంజర్, చింతలచందా, చమన్ పల్లి, తీర్పెల్లి, మామడ మండలం లో టెంబూర్ని, ఆదర్శనగర్, న్యూ లింగంపల్లి, దిలవార్ పూర్ మండలంలో కంజర్, కదిలి గ్రామాలకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.



# కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టింది.

## బి. ఆర్. ఎస్ మండల అధ్యక్షుడు ఎం. రవి కుమార్ యాదవ్.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టి కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారనికి తెర లేపారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూర్ పట్టణంలో గాంధీ చౌరస్తాలో బి. ఆర్. ఎస్. పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎం.రవి కుమార్ యాదవ్ నల్ల చొక్కాను ధరించి మాట్లాడుతూ కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించాలని సంకల్పంతో నిర్మించిన ప్రాజెక్టులో అవినీతి జరిగిదని కాంగ్రెస్ పార్టీ బి. ఆర్. ఎస్ పార్టీ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నది ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను గాలికి వదిలేసి బి ఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, హరీష్ రావులపై తప్పుడు కేసులను పెట్టాలని దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐకి అప్పజెప్పరని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి బి. ఆర్. ఎస్ అధినేత కెసిఆర్, హరీష్ రావు పై ఎన్ని కేసులు పెట్టిన వారు కడిగిన ముత్యముల బయటికి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రేచింతల సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరేశలింగం, మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వష్, తిప్పడంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మూలమల్ల షరీఫ్, భీమన్న, రియాజ్ అలీ, శీను, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, అనిల్, జానకి రాములు, శేఖర్,అశోక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికలు లేక కుంటుపడ్డ అభివృద్ధి.

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరికలు

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :



గత రెండేళ్లుగా పంచాయతీ ఎన్నికలు జరగక,నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండలంలో మంగళవారం జరిగిన పార్టీ చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాంగి గ్రామ మాజీ ఎంపీటీసీ,మాజీ ఉప సర్పంచ్ తో పాటు పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో నిండు మనసుతో బీజేపీ పార్టీని ఆదరించిన ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు.సాంగ్వి,సైదపూర్ ఎంపీటీసీ,సైదపూర్ ఉపసర్పంచ్ వేలాది కిస్టు,సైదపూర్ పటేల్ దేవరావు,ప్రకాష్,కుమ్రా బీంరావ్,బిఆర్ఎస్ పార్టీ కి చెందిన వారు ఎమ్మెల్యే పాయల్ శంకర్ సమక్షంలో బీజేపీ లో చేరడం జరిగింది.నాయకులు అస్తక్ సుభాష్,పోతారాజు,రమేష్,సురేష్,రాము,రోహిదాస్,తారు,దినేష్ మండల నాయకులు పాల్గొన్నారు.

# బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి అడ్డంకులు

## -రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక-వైఎస్ వర్ధంతి సందర్భంగా పిసిపి నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్2(సమయజ్యోతి):** గవర్నర్‌ను కలిసేందుకు బిఆర్ఎస్ నేతలు వచ్చారు కానీ.. బిజెపి ముఖం చాటేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై సోమవారం గవర్నర్ వద్దకు అఖిలపక్షం వెళ్లిందని అన్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ లో మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ఎందుకు స్పందించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 3 చట్టాలు తెచ్చినా బిజెపి అడ్డుపడుతోందని మండిపడ్డారు. బిసి నాయకులమని, బిసి బిడ్డలం అని చెప్పుకునే అర్హత ఎక్కడిదని నిలదీశారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సొత్తు దోచుకుంటుందని, ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ కు శిక్షపడిందని విమర్శలు గుప్పించారు. ఘోష్ కమిషన్ నివేదికపై తదుపరి చర్యల నిర్ణయం బిజెపిపై ఉందని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్సీ కవిత భాగస్వామిగా ఉన్నారని తెలియ జేశారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ను కవిత ఎప్పుడైనా అడిగారా? అని, కవితకు ఈ రోజు కనబడుతున్న అవినీతి ఆ రోజు ఎందుకు కనబడలేదని మహేష్ గౌడ్ అని ప్రశ్నించారు. పంపకాల్లో తేడా జరిగి ఉండవచ్చుని.. అవినీతి జరిగింది వాస్తవమని, వాటాల్లో తేడా తప్ప.. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగిందనేది వాస్తవం అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. వైఎస్ఆర్ తన కోరిక తీరకుండానే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి మహేష్ కుమార్ గౌడ్ సహా మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు నివాళులు అర్పించారు.టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... 'రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని వైస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక. ఆ కోరిక తీరకుండానే ఆయన వెళ్లిపోయారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రతి పౌరుడు రాజశేఖరరెడ్డిని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారు. రైతే ద్యేయంగా పాలన చేసినటు-వంటి గొప్ప వ్యక్తిఆ ఆయన. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి కార్యకర్త వైఎస్ఆర్‌ను గుర్తుంచుకుంటారు' అని చెప్పారు. కేవీపీ రామచంద్రరావు, దానం నాగేందర్ మహానేత వైఎస్ఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు. వైస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ, కుమారుడు వైఎస్ జగన్, కోడలు వైఎస్ భారతిలు నివాళులు అర్పించారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా వైసీపీ నేతలు మహానేతను స్మరించుకున్నారు.

# ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సిబిఐకి నో

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబర్2(సమయజ్యోతి):** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

# కవితది వారి కుటుంబ సమస్య

## -ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు-ఆమె సస్పెన్షన్‌పై మేం స్పించబోం

## -కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు-పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):** భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు- గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం



రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

----

# కాళేశ్వరం కూలింది...బిఆర్ఎస్ కుప్పకూలింది

## -మూడు పిల్లర్లు కూలితే..ఇప్పుడు పార్టీ మూడు ముక్కలు-సిబిఐకి ఆధారాలు ఇచ్చి రేవంత్ నిజాయితీ చాటాలి

## -కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం అనకొండలు బయటపడ్డాయి-బిజెపి ఎంపి లక్ష్మణ్ వ్యాఖ్య

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):** మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఅరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పు కొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయాని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి ఆనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటుకు యువత, ఉద్యోగులు, ప్రజలు పోరాటం చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుంది. భారత రాష్ట్ర సమితి రూ. వందలకోట్లకు పడగలెత్తింది. ఇటీవల కాళేశ్వరం కూలితే.. తాజాగా భారత రాష్ట్ర సమితి కూలి పోయింది. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీశ్‌రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారని, వారిద్దరూ అవినీతి అనకొండలు అని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను బలిపశువును చేశారని అన్నారు. అంటే హరీశ్‌రావు, సంతోష్ అవినీతిలో కేసీఆర్‌కు పాత్ర ఉందనే అర్థం. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి.. అవినీతి పరులకు శిక్ష పడాలి. అవినీతిలో అధి ,కారులు, కాంట్రాక్టర్లు ఎవరున్నా వారిని శిక్షించాలని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్ల గొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల



త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటు-న్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ

## తెలంగాణ ప్రభుత్వం సిఫారసు

**హైదరాబాద్,సెప్టెంబర్2(సమయజ్యోతి):** కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు- ఎన్‌డీఎస్ఏ గుర్తించిందని.. ప్రణాళిక, డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అందుకే ఈ అంశంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- కూడా విచారణ జరిపి లోపాలను గుర్తించిందని తెలిపింది. ఎన్‌డీఎస్ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని లేఖలో ప్రభుత్వం ప్రస్తావించింది. మరోవైపు రాష్ట్రానికి సీబీఐ రాకుండా గతంలో ఉన్న ఆదేశాలను సడలిస్తూ జీవో విడుదల చేసింది. సీబీఐ విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తామని ప్రభుత్వం పేర్కొంది.

# లండన్ వినాయక నిమజ్జనంలో విషాదం

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీల మృతి

**హైదరాబాద్,సెప్టెంబర్2(సమయజ్యోతి):** లండన్‌లో జరిగిన వినాయక నిమజ్జనం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. నిమజ్జనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాద్ వాసులు మృతిచెందారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులను నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య (23), ఉప్పల్‌కు చెందిన రిషితేజ (21)గా గుర్తించారు. ఈ ఘటనలో మరో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులంతా తెలుగు రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించారు. నాదర్‌గుల్‌కు చెందిన తర్రె ఐలయ్య, మంగమ్మల చిన్నకుమారుడు చైతన్య. బీ-టె-క్ పూర్తిచేసిన ఆయన.. ఉన్నత చదువుల కోసం 8 నెలల క్రితం లండన్ వెళ్లాడు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని 8 మంది స్నేహితులతో రెండు కార్లలో నిమజ్జనానికి బయల్దేరారు. తిరిగి వస్తున్న సమయంలో వీరి కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చైతన్య, రిషితేజ మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించి సోమవారం రాత్రి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. వీరి మృతితో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో చుట్టుపక్కల వారు కూడా కన్నీరు మున్నీరయ్యారు.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

## కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

**హైదరాబాద్,సెప్టెంబర్2(సమయజ్యోతి):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# వామన్‌రావు దంపతుల హత్య దర్యాప్తు చేపట్టిన సిబిఐ

**హైదరాబాద్,సెప్టెంబర్2(సమయజ్యోతి):** పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన న్యాయవాదులు గట్టు- వామన్‌రావు, నాగమణి దంపతుల హత్య కేసులో దర్యాప్తు బాధ్యతలను సీబీఐ చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 120బీ, 341, 302, 34 సెక్షన్ల కింద సీబీఐ కేసు నమోదుచేసింది. నిందితులుగా వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్ పేర్లను చేర్చింది. 2021, ఫిబ్రవరి 17న పెద్దపల్లి సమీపంలో వామనరావు దంపతులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నమోదైన కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ వామన్‌రావు తండ్రి గట్టు-కిషన్‌రావు సుప్రీం కోర్టులో పిషన్ దాఖలు చేశారు. గత నెల 12న పిటిషనర్‌కు అనుకూలంగా తీర్పు వెలువరించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసును సీబీఐకి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీబీఐ కేసు నమోదుచేసింది.ఈ హత్య కేసులో కిషన్ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదయింది. అయితే ఈ కేసు దర్యాప్తును చేపట్టి తుది నివేదిక దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆగస్టు 12న ఆదేశించింది. దీంతో ఇప్పటికే రామగిరి పీఎస్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను అదే సెక్షన్ల కింద మంథని మండలం గుంజపడుగుకు చెందిన వెల్ది వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్‌లపై రీరిజష్టర్ చేసి విచారణ చేపడుతున్నాం' అని సీబీఐ పేర్కొంది. కేసు దర్యాప్తు అధికారిగా ఇన్స్‌పెక్టర్ విపిన్ గహలోత్ వ్యవహరించనున్నారు.

# ఉద్యోగ సంఘాలతో మంత్రుల చర్చలు ఆందోళన వాయిదా వేసుకున్న ఉద్యోగులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):** సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ- హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు- చేస్తామని మంత్రివర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ- అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు- ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.

# మహేశ్ కో ఆపరేటివ్ బ్యాంక్ అవకతవకలు

## రూ.1.1 కోట్ల విలువైన స్థిరాస్తుల ఈడీ అటాచ్

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):**

హైదరాబాద్ నగరంలోని మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు అవకతవకలపై ఈడీ చర్యలకు ఉపక్రమించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్లలోని రూ. 1.1 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ అటాచ్ చేసింది. బ్యాంకు మాజీ ఎండీ, సీఈవో ఉమేష్ చంద్ అసవా కుమారుడు రోహిత్ అసవా పేరిట ఈ ఆస్తులు ఉన్నాయి. రుణాల కోసం 2, 4శాతం కమీషన్ వసూలు చేసినట్టు- ఆరోపణలున్నాయి. అక్రమ సొమ్ముతో ఆస్తులు కొనుగోలు చేసినట్టు- ఈడీ గుర్తించింది. మాజీ ఛైర్మన్ రమేష్ కుమార్ బంగ్, ఉమేష్ చంద్ అసవా, పురుషోత్తం దాస్ మందానపై ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదయ్యాయి. అక్రమాస్తుల కొనుగోలు ద్వారా మనీలాండరింగ్ జరిగినట్టు ఈడీ భావిస్తోంది. ఈ మేరకు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

## మీడియాతో ప్రొఫెసర్ కోదండరామ్

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):**

ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికలు.. దేశ ప్రయాణం ఏ దిశలో సాగాలో నిర్దేశించే ఎన్నికలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజ్యాంగ నిపుణుడైన సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరమన్నారు. కొందరి ఆధిపత్యం అడ్డుకోవాలంటే ఆయన గెలవాలని కోదండ అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోదండరామ్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరరక్షణ దేశ ప్రయోజనాలను జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాపాడతారు. ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు కోదండరామ్ అన్నారు. ఆధిపత్యం, అధికారం కోసం మాత్రమే ఆలోచిస్తున్న కొందరికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను రక్షించడం కోసం పార్టీలకు అతీతకంగా ముందుకొచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. న్యాయ కోవిదులు, యూనివర్సిటీల మాజీ వీసీలు, రాజ్యాంగబద్ధ సంస్థల మాజీ ఛైర్మన్‌లు, సీనియర్ జర్నలిస్టులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తులు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా సంతకాల చేశారని చెప్పారు. అర్బన్ నక్సలైట్ అంశంపై కోదండరామ్ మాట్లాడుతూ.. అర్బన్ నక్సలైట్ అంటే అర్థం ఏంటో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అర్బన్ ఏరియాలో పని చేసినంత మాత్రాన నక్సలైట్ ముద్ర వేయడం ఏంటి?ప్రజాస్వమ్య పరిరక్షణ కోసం పనిచేస్తే ఆ ముద్ర వేసేస్తారా?సామాజిక అభివృద్ధి, వికాసం పట్ల ఈ ముద్ర వేసేవారికి వ్యతిరేకత ఉందని అనుకోవాలి. అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటేనే.. ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకత ఉందని అర్థం అన్నారు.




# బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగల పార్టీలు

## మంత్రి వివేక ఘాటు విమర్శలు

**మంచిర్యాల,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):**

బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలు అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. రైతులకు సరిపడ యూరియా అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. యూరియా కోసం బీజేపీ, బీఆర్ఎస్ ధర్నాలు చేయాల్సింది గల్లీల్లో కాదని ఢిల్లీలో అని చురకలంటించారు. మంగళవారం మందమర్రి మండలం రామ క్రిష్ణపూర్ లో 230 లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. తర్వాత ఫిషరీస్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి 12 వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పది ఏండ్ల కాలంలో తెలంగాణలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ సంపదను దోచుకోవడం, ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు దండుకోవడం ఒక్కటే బీఆర్ఎస్ లక్ష్యంగా ఉండేదన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో చెన్నూరులో రైతుల పంటలు మునిగిపోతే గత బీఆర్ఎస్ నాయకులు ఏనాడు పట్టించుకోలే విమర్శించారు. కేవలం కమిషన్ల కోసమే కేసీఆర్ తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను తరలించారని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని.. అర్హులందరికీ డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల మందికి ఇండ్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు.




# కుటుంబం కన్నా పార్టీ ముఖ్యమని చాటిన కెసిఆర్

## పార్టీ ఎమ్మెల్యేలు వివేకానంద, పల్లాల స్పందన

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):**

ఎమ్మెల్సీ కవిత పనులవల్ల బిఆర్ఎస్ పార్టీకి నష్టం జరుగుతోందని గుర్తించారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా మని అన్నారు. వివేకానంద మీడియాతో మాట్లాడుతూ.. పార్టీకి నష్టం చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని నిర్ణయం తీసుకు న్నారని, తప్పు చేస్తే కుటుంబ సభ్యుల నైనా సహించనని కెసిఆర్ గతం లోనే చెప్పారని తెలియజేశారు. కన్న బిడ్డ కంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని, పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని వివేకా నంద పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల నిర్ణయం మేరకే ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. పార్టీకి వ్యతి రేకంగా ఎవరూ మాట్లాడిన చర్యలు తప్పవని.. కూతురైన, బంధువువైనా సరే.. పార్టీ శ్రేయస్సే కేసీఆర్‌కు ముఖ్యమని తేల్చి చెప్పారు. ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పందించారు. కవిత కాంగ్రెస్ పార్టీ ఉచ్చులో పడి బీఆర్ఎస్ సీనియర్ నాయకులపై బాధ్యత రహితమైన ప్రకటనలు చేయడం దురదృష్ట కర మన్నారు. ప్రాంతీయ పార్టీలలో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటని విమర్శించారు. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలలో చిచ్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బ తినకుండా కేసీఆర్ ఈ నిర్ణయం తీసు కున్నారని.. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. నేత కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. గత కొద్ది రోజులుగా కవిత ప్రవర్తిస్తున్న తీరు తెన్నులు, కొన సాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నందున ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్ప డటం, పార్టీ కీలక నేతలకు వ్యతిరేకంగా మాట్లాడటంతో కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు- ప్రకటనలో పేర్కొన్నారు. కవిత సస్పెండ్‌ను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ స్వాగతిస్తున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. కొంతకాలంగా పార్టీకి నష్టం కలిగించేలా కవిత వ్యవహ రిస్తున్నా రన్నారు. కవిత సస్పెన్షన్ విషయంలో పార్టీ సరైన నిర్ణయం తీసుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ తన కుమార్తె కవిత కంటే పార్టీ భవిష్యత్తు ముఖ్యమని సందేశం ఇచ్చారన్నారు. అయితే కవిత చేస్తున్న ఆరో పణలను ఎవరూ విశ్వసిం చరని గుర్తు చేశారు. కష్ట కాలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉండాల్సిన కవిత శత్రువులకు చేయూత నివ్వడంతో తమ మనసులు బాధిస్తున్నాయని బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కవిత ప్రభావం ఏమీ ఉండదంటూ

# కటుంబం కన్నా పార్టీయే ముఖ్యం

## -కెసిఆర్ నిర్ణయంతో మరోమారు స్పష్టం-కవిత వెనక ఎవరో ఉన్నారన్న అనుమానం

## -బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి, గొంగడి సునీత

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):**

తెలం గాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సస్పెన్షన్ వేటు-వేయడంపై ఆ పార్టీలోని సీనియర్ నేతలు సత్యవతి రాథోడ్, గొంగిడి సునీత స్వాగ తించారు. ఈ సందర్బంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. మూడు నెలలుగా కవిత చేస్తున్న ఆరోపణలపై తమ పార్టీ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసు కున్నారని తెలిపారు. తమ పార్టీ నాయకుడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నామని స్పష్టం చేశారు. ఆయన నిర్ణ యానికి తాము మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటిం చారు. కవితను సస్పెండ్ చేయడం తో మహిళలు ఎక్కువగా సంతోషి స్తున్నారని పేర్కొన్నారు. కవిత తీరు బీఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బ తీసేలా ఉన్నాయని చెప్పారు. సోమ వారం కవిత చేసిన వ్యాఖలతో కేసీఆర్ చాలా బాధపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టాన్ని నివారించడం కోసం కార్యకర్తలకు మనో ధైర్యం ఇవ్వడం కోసం కవితని సస్పెండ్ చేశారని వివరించారు. పార్టీకి నష్టం చేస్తే సొంత కుటుంబ సభ్యులపైన కూడా చర్యలు తీసు కుంటానని కేసీఆర్ గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. కోట్ల మంది పార్టీ కార్యకర్తల కంటే పేగు బంధం ఎక్కువ కాదంటూ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తాము ఎన్నిసార్లు చెప్పినా కవిత.. తన వైఖరిని మాత్రం మార్చుకోలేదన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద కాదని చెప్పారు. కవిత వ్యాఖ్యలు.. పార్టీ నేతలను మనోవేదనకు గురిచే శాయని చెప్పారు. కవిత వెనుక ఎవరో ఉండి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు. తమ నాయకుడి బిడ్డగా కవితంటే తమకు గౌరవం ఉందన్నారు. కానీ ఆమెకు దక్కిన గౌరవాన్ని కాపాడుకో లేక పోయిందని విచారం వ్యక్తం చేశారు. పార్టీ ఉంటే ఎంత పోతే అనడం ఏంటంటూ కవితను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. మరి నువ్వు ఉంటే ఏంటి? పోతే ఏంటి? అంటూ కవితకు సత్యవతి రాథోడ్ చురకలంటించారు. బిఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానంటే తానే వద్దనట్లు- కవిత చెప్పారని.. అలాంటి ఆమె మీద కేసీఆర్‌కు ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత తనకు తానే గొయ్యి తీసుకుందని గొంగిడి సునీత స్పష్టం చేశారు. కేసీఆర్‌ను గౌరవించినట్లే కవితను సైతం తెలంగాణ సమాజం గౌరవించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఉంది కాబట్టే కవితకు ఎంపీగా, ఎమ్మెల్సీగా పోటీ- చేసేందుకు బి ఫాం ఇచ్చారన్నారు. అది మరిచి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో అడుగు పెట్టీ- చూడండంటూ కవితకు గొంగడి సునీత సవాల్ విసిరారు. నిన్ను నిలదీసేందుకు సిద్ధంగా ప్రజలు ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నీకు నచ్చక పోవచ్చు.. కానీ తెలంగాణ సమాజం మాత్రం బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటు-దని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన వారిలో మీరు ఒకరిగా మిగలాలంటే తాము చేసేది ఏమిలేదని కవితకు గొంగడి సునీత సూచించారు. బీఆర్ఎస్ పార్టీలోని సీనియర్ నేతలు హరీష్ రావు, సంతోష్‌లపై కవిత చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు. ఈ పార్టీని నమ్ముకుని ఎంతో మంది ఉన్నారని చెప్పారు. అలాంటి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటే బాధేసిందన్నారు. పేగు బంధం కంటే పార్టీ బంధం గొప్పదని కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. కేసీఆర్ నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నానని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల నిర్ణయం మేరకే కల్వకుంట్ల కవిత సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టి నందు వల్లే ఈ నిర్ణయం తీసు కున్నట్లు- వివరించారు. కవిత వ్యాఖ్యలు వెనుక కాంగ్రెస్ పార్టీ ఉందని ఆయన కుండ బద్దలు కొట్టారు. కల్వకుంట్ల కుటుంబాన్ని చీల్చాలని కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నిందని ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలను చీల్చి వారి కుటు-ం బాలలో చిచ్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అంటూ అభి వర్ణించారు. కర్ణాటక, తమిళనాడులో సైతం కాంగ్రెస్ పార్టీ ఇదే చేసిందని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ మాటలకు కవిత లొంగిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

## -సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ

## -5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి

## -అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 1(సమయజ్యోతి):**

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరి యాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపు తున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరను న్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అను గుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయా లని ఆదేశించారు. అదేవిధంగా ఇటీ వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యా యం జరగకుండా, సకాలంలో సహాయం అందిం చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిం దిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.



# టీ20లకు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్

ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ఆస్ట్రేలియా వచ్చే ఏడాది టెస్ట్ క్రికెట్ లో బిజీ షెడ్యూల్ ను కలిగి ఉంది. ఇందులో బంగ్లాదేశ్ తో టీ20 సిరీస్, దక్షిణాఫ్రికా టూర్, న్యూజిలాండ్ తో 4 మ్యాచ్ ల సిరీస్ ఉన్నాయి. ఆస్ట్రేలియా జనవరి 2027 లో భారత్ లో 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది, ఇది ICC ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ పరంగా చాలా కీలకం. తరువాత, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వేలలో ODI ప్రపంచ కప్ 2027 నిర్వహిస్తున్నారు. ఇందులో ఆస్ట్రేలియా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి దిగుతుంది. టెస్ట్, వన్డేలకు అధిక ప్రాధాన్యతనిస్తూ స్టార్క్ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ.. “భారత క్రికెట్ జట్టుతో టెస్ట్ సిరీస్, యాషెస్, తరువాత 2027 ODI ప్రపంచ కప్. ఈ టోర్నమెంట్లలో నన్ను నేను ఫిట్ గా ఉంచుకోవడానికి, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ఇది సరైన నిర్ణయం అని నేను భావిస్తున్నాను. 2026 లో జరిగే టీ20 ప్రపంచ కప్ కోసం కొత్త బౌలింగ్ విభాగం సిద్ధం కావడానికి తగినంత సమయం ఇస్తుందని’ పేర్కొన్నాడు. కీలక నిర్ణయం తీసుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌కు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ టెస్ట్ టూర్, యాషెస్ సిరీస్, 2027 %ాణ×% ప్రపంచ కప్ లను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు 35 ఏళ్ల స్టార్క్ తెలిపాడు. అతను జూన్, 2024 లో భారత్ తో చివరి టీ20 మ్యాచ్ ఆడాడు.స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ.. “ఎల్లప్పుడూ టెస్ట్ క్రికెట్ నా మొదటి ప్రాధాన్యత. నేను ఆస్ట్రేలియా తరపున ఆడిన ప్రతి టీ20 మ్యాచ్ లో ప్రతి నిమిషాన్ని ఆనందించాను. 2021 ప్రపంచ కప్ లో ఆసీస్ టైటిల్ గెలిచింది. మా జట్టు అద్భుతంగా ఉంది. ఆ సమయాన్ని మేం ఆస్వాదించాం. చాలా సరదాగా గడిపాం” అని తెలిపాడు.




# చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్

అఫ్ఘానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ సంచలనం సృష్టించాడు. తాజాగా పాకిస్థాన్, యూఏఈతో జరుగుతున్న ట్రై సిరీస్?లో రషీద్ వరల్డ్ రికార్డు కొట్టాడు. తాజాగా యూఏఈతో జరిగిన మ్యాచ్?లో 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్?గా రషీద్ ఖాన్ చరిత్ర సృష్టించాడు. తాజా మ్యాచ్?లో 3 వికెట్లతో రషీద్.. 165 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. దీంతో ఇంటర్నేషనల్ టీ20లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. 2015లో అరంగేట్రం చేసిన రషీద్ ఇప్పటిపరకు 98 మ్యాచ్?ల్లో ఆడాడు. ఇందులో 6.07 ఎకనమీతో 165 వికెట్లు నేల కూల్చాడు. ఈ క్రమంలోనే న్యూజిలాండ్ స్టార్ పేసర్ టిమ్ సౌథీ 164 వికెట్లను అధిగమించాడు. 126 మ్యాచ్?ల్లో 164 వికెట్లు పడగొట్టాడు. కాగా, 2025 ఆసియా కప్‌కు సన్నాహకంగా అఫ్గాన్, పాకిస్థాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్లు ముక్కోణపు సిరీస్ ఆడుతున్నాయి. టోర్నమెంట్‌లో మూడవ జట్టు యుఏఈ. సోమవారం ఆతిథ్య జట్టుతో జరిగిన మ్యాచ్?లో రషీద్ ప్రపంచ రికార్డులో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్?లో యూఏఈని ఓడించడంలో అతడు బంతితో కీలక పాత్ర పోషించాడు. తన నాలుదు ఓవర్ల కోటాలో 21 పరుగులిచ్చి, మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే మూడో వికెట్‌తో, రషీద్ అదుదైన ఘనత సాధించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 188 పరుగులు చేసింది. సెదికుల్లా ఆతల్ (54 పరుగులు), ఇబ్రహీం జర్దాన్ (63 పరుగులు) హాఫ్ సెంచరీలు చేశారు. అజ్మతుల్లా (20), కరిమ్ జనద్ (23) నాటౌట్ చివర్లో మెరుపులు మెరిపించారు. అనంతరం 189 ఛేదనలో దిగిన యూఏఈ, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 150 పరుగులకు పరిమితం అయ్యింది. దీంతో 38 పరుగుల తేడాతో అఫ్గాన్ మ్యాచ్?లో విజయం సాధించింది.

## గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు

టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో మోస్ట్ స్టైలిష్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ పర్యటన అనంతరం టీమిండియా నెల రోజుల పాటు విశ్రాంతి దొరికింది. ఆసియా కప్ 2025తోనే టీమిండియా మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనుంది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుండగా.. విశ్రాంతి సమయాన్ని ఆటగాళ్లతో పాటు కోచ్‌లు ఆస్వాదిస్తున్నారు. తాజాగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లోని ఓ మ్యాచ్‌కు గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. ఈ సందర్భంగా అతను రాపిడ్ ఫైర్ క్వశ్చన్ రౌండ్‌లో పాల్గొన్నాడు. శుభ్‌మన్ గిల్‌ను మోస్ట్ స్టైలిష్ బ్యాటర్‌గా పేర్కొన్నాడు. క్లచ్‌గా సచిన్ టెండూల్కర్, స్పీడ్‌కు జస్‌ప్రీత్ బుమ్రా, దేశీబాయ్‌గా విరాట్ కోహ్లీ, గోల్డెన్ ఆర్మ్‌గా నితీశ్ రాణా, మిస్టర్ కన్‌స్టిస్టెంట్‌గా రాహుల్ ద్రవిడ్, రన్ మెషీన్‌గా లక్ష్మణ్, మోస్ట్ ఫన్నీ ప్లేయర్‌గా రిషభ్ పంత్ పేర్లను సూచించాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా జహీర్ ఖాన్ పేరు పేర్కొన్నాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా బుమ్రాను ఎంచుకోవాలని ఉన్నా.. అతనికి స్పీడ్ ట్యాగ్ ఇచ్చానని తెలిపాడు. టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మకు గంభీర్ ఎలాంటి ట్యాగ్ ఇవ్వకపోవడం గమనార్హం. గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా మిశ్రమ ఫలితాలను ఎదుర్కొంది. టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలు చవిచూసిన టీమిండియా.. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు ఆసియా కప్ 2025లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది.





# రోహిత్ శర్మ రికార్డును బద్దలుకొట్టిన మహ్మద్ వసీం

ఆసియా కప్‌నకు ముందు యుఏఈ టీ20 కెప్టెన్ మహ్మద్ వసీం అద్భుతంగా రాణించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతోన్న ట్రై-సిరీస్ మ్యాచ్‌లో ఈ కుడిచేతి వాటం బ్యాటర్ 37 బంతుల్లో 67 పరుగులు చేసి 6 సిక్సర్లు బాదాడు. దీంతో రోహిత్ శర్మ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.అంతర్జాతీయ టీ20లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా మహ్మద్ వసీం నిలిచాడు. కెప్టెన్‌గా, అతని బ్యాట్ నుంచి 110 సిక్సర్లు వచ్చాయి. ఇది ప్రపంచ రికార్డు.టీ20 కెప్టెన్‌గా 105 సిక్సర్లు కొట్టిన రోహిత్ శర్మను మహ్మద్ వసీం అధిగమించాడు. టీ20 కెప్టెన్‌గా 100 కంటే ఎక్కువ సిక్సర్లు కొట్టిన ఆటగాళ్లు ఈ ఇద్దరు మాత్రమే.ముహమ్మద్ వసీం టీ20ల్లో అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 80 మ్యాచ్‌ల్లో 38 కంటే ఎక్కువ సగటుతో 2859 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ కూడా 150 కంటే ఎక్కువ. వసీం %ు%20 ఇంటర్నేషనల్‌లో 3 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు చేశాడు.ముహమ్మద్ వసీం పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో జన్మించాడు. 16 సంవత్సరాల వయస్సు వరకు, ఈ ఆటగాడు పంజాబ్‌లోని మియాన్ చన్ను వీధుల్లో టేప్ బాల్ క్రికెట్ ఆడేవాడు. ఆ తర్వాత, 2017 సంవత్సరంలో, అతను యూఏఈకి వెళ్లాడు. అక్కడ అతను సేల్స్‌మ్యాన్‌గా పనిచేయడం ప్రారంభించాడు. క్లబ్ క్రికెట్ కూడా ఆడాడు. అతని ప్రతిభను ముదస్సర్ అలీ గుర్తించాడు. వసీంకు రెసిడెన్సీ వీసా కూడా లభించింది. 2023 సంవత్సరంలో, ఈ ఆటగాడు యూఏఈకి టీ20 కెప్టెన్ అయ్యాడు. అదే సంవత్సరంలో ఒక క్యాలెండర్ సంవత్సరంలో 100 సిక్సర్లు కొట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు.

# ఆసియా కప్‌లో నంబర్ వన్‌గా సూర్యకుమార్ యాదవ్..



సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. అంతకు ముందు సూర్యకుమార్ యాదవ్ నంబర్ వన్ అయ్యే ఛాన్స్ ఉంది. 2025 ఆసియా కప్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో సహా మొత్తం ఏడుగురు ఆటగాళ్లను ఓడించే అవకాశం ఉంది. టీ20 ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్ రేసు ఇది. ఇందులో సూర్యకుమార్ యాదవ్ నంబర్ 1 కావడానికి కొన్ని అడుగుల దూరంలో ఉన్నాడు.పురుషుల టీ20 ఆసియా కప్‌లో అఫ్గానిస్తాన్ బ్యాట్స్‌మన్ నజీబుల్లా జద్రాన్ అత్యధిక సిక్సర్లు (13) బాదాడు. ఈ ఆటగాడు 8 మ్యాచ్‌ల్లో 35.20 సగటుతో 176 పరుగులు కూడా చేశాడు. ఆసియా కప్‌లో భారత్ తరపున రోహిత్ శర్మ అత్యధిక సిక్సర్లు బాదాడు. రోహిత్ 9 మ్యాచ్‌ల్లో 12 సిక్సర్లు బాదాడు. అతని తర్వాత 10 మ్యాచ్‌ల్లో 11 సిక్సర్లు బాదిన విరాట్ కోహ్లీ వచ్చాడు. టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్నాడు. 5 మ్యాచ్‌ల్లో 8 సిక్సర్లు బాదాడు. రాబోయే ఆసియా కప్‌లో అతను సులభంగా నంబర్ వన్ అవ్వగలడు. రాబోయే ఆసియా కప్‌లో సూర్యకుమార్ యాదవ్ కేవలం 6 సిక్సర్లు మాత్రమే కొట్టాలి. అతను నంబర్ 1 అవుతాడు. అయితే, అతని పోరాటం 12 సిక్సర్లు కొట్టి రెండవ స్థానంలో ఉన్న రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు ఆసియా కప్‌లో ఆడుతున్నారు. నజీబుల్లా జద్రాన్‌కు ఆసియా కప్ కోసం ఆఫ్ఘన్ జట్టులో స్థానం లభించలేదు. కాబట్టి, సూర్య పోరాటం నేరుగా రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు లాంగ్ షాట్లు ఆడటానికి ప్రసిద్ధి చెందారు.చాలా కాలం తర్వాత తిరిగి వస్తున్నందున సూర్యకుమార్ యాదవ్‌కు ఆసియా కప్ కీలక టోర్నమెంట్. ఐపీఎల్ సమయంలో సూర్యకుమార్ యాదవ్ స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడ్డాడు. ఆ తర్వాత జర్మనీలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. సూర్య తన పూర్తి సామర్థ్యంతో ఆడితే, ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టడం అతనికి కష్టం కాదు.



మార్పు మన ఇంటినుంచే


# మొదలు కావాలి నటి కృతి సనన్ వెల్లడి

హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు హీరోయిన్‌లకు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం –టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు– తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చిందఅని తెలిపారు. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని కృతి అన్నారు.

# గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి

## పుష్పతో పోలుస్తూ నెట్టింట కామెంట్స్

బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్‌ఐలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్ట్‌లు వెలువెడుతున్నాయి.ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి శీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు– చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయమన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందించారు. వేదం సినిమాలో సరోజ పాత్ర ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి.. రెండింటినీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. క్రిష్ నన్ను నమ్మి ఇలాంటి అవకాశం ఇవ్వడం గౌరవంగా ఉంది. 2023లో నాకు 'ఘాటి' గురించి చెప్పారు. ఆసక్తిగా అనిపించింది. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో ఇదీ ఒకటవుతుందని తెలిపారు. 'పుష్ప', 'ఘాటి'లపై దర్శకుడు క్రిష్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నేను ఏ సినిమా తీసినా సొసైటీ–పై నిబద్ధతతోనే తీస్తాను. 'పుష్ప' సినిమా ఒక వ్యక్తి స్వాగ్‌ను చూపుతూ తీసిన చిత్రం. అల్లు అర్జున్ అందులో అద్భుతంగా నటించారు. సుకుమార్ దాన్ని గొప్పగా చిత్రీకరించారు. వైల్డ్‌ఫైర్ అనే దాన్ని ప్రపంచానికి చూపించారు. అది ఒకతరహా.. 'ఘాటి' మరో రకమైన చిత్రం. ప్రస్తుతం సమాజంలో గంజాయి వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి. ఈ గంజాయి స్మగ్లింగ్ వెనక చాలా జరుగుతుంది. దీనికి ఎంతోమంది బలైపోతున్నారు. ఈ అంశంపై నేను దీన్ని రూపొందించానని తెలిపారు.




# పవన్‌కు నటి రాశీఖన్నా విషెస్

## ఉస్తాద్ మూవీ స్టిల్‌తో అభినందనలు





ఓ వైపు యాక్టర్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుని.. మరోవైపు జనసేన పార్టీ చీఫ్‌గా, ఏపీ డిప్యూటీ– సీఎంగా సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణం కొనసాగిస్తున్నారు పవన్ కల్యాణ్. మంగళవారం పుట్టినరోజు జరుపుకుంటున్న పవన్ కల్యాణ్‌కు అభిమానులు, ఫాలోవర్లు, కోస్టార్లు పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. హరీష్ శంకర్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ కల్యాణ్‌తో తొలిసారి పని చేసే అవకాశం కొట్టేసిన రాశీఖన్నా తన కోస్టార్‌కు బర్త్ డే విషెస్ తెలియజేసింది.ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ సందర్భంగా లొకేషన్‌లో డైరెక్టర్ హరీష్ శంకర్, పవన్ కల్యాణ్‌తో సీన్ గురించి డిస్కషన్ చేస్తున్న స్టిల్‌ను షేర్ చేసింది. పవన్ కల్యాణ్ సార్ మీ బలం, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో మీ ప్రయాణం మిలియన్ల మందికి స్ఫూర్తిని అందిస్తూనే ఉంది. ఈ ఏడాది మీరు మరింత ఆయురారోగ్యాలతో ఉండాలని.. మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నానని క్యాప్షన్ పెట్టింది రాశీఖన్నా. ఇప్పుడీ స్టిల్ సినిమాపై క్యూరియాసిటీ– పెంచుతూనే.. మరోవైపు నెటిజన్ల అ–టె–న్షన్‌ను తనవైపునకు తిప్పుకుంటోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నాకీలక పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే చాలా క్రితం రిలీజ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ–. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ ÷–టసైల్ ఆఫ్ మ్యానరిజంతో సాగుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. గబ్బర్ సింగ్ కాంబోలో రాబోయే సినిమా ఎలా ఉండబోతుందో మరోసారి గ్లింప్స్‌తో హింట్ ఇచ్చేశాడు హరీష్ శంకర్.

# పవన్ బర్త్‌డే మ్యాషప్ వీడియో అదుర్స్

అభిమానులతో పాటు భక్తులను కూడా సొంతం చేసుకున్న ఏకైక హీరో పవన్ కల్యాణ్. ఈ మాట ఇప్పటికే ఎంతోమంది సెలబ్రిటీలు పలు సందర్భాల్లో చెప్పారు. పవర్ స్టార్ పుట్టినరోజు కావడంతో సోషల్ మీడియా కళకళలాడుతోంది. ఈ సందర్భంగా ఆయనకు సంబంధించిన స్పెషల్ మ్యాష్‌అప్ వీడియో ఆకట్టుకుంటోంది. 'ఈశ్వరా.. పవనేశ్వరా..' అంటూ ప్రారంభమైన ఈ వీడియోలో ఆయన సినీ జీవితంతో పాటు– రాజకీయ రంగంలోని ఒడుదొడుకులను కూడా చూపారు. పవన్ ఎమోషనల్ డైలాగులు.. ఆయన స్పీచ్‌లు అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.



# అనిరుధ్ చేతుల్లోకి ఖైదీ-2 సంగీతం

తమిళ హీరో కార్తీ, తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ ఖైదీ . 2019లో విడుదలైన ఈ చిత్రం కార్తీ కెరీర్‌లో మంచి విజయాన్ని నమోదు చేసింది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడు రాబోతుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. కూలీ సినిమా విడుదల తర్వాత ఖైదీ 2 ఉండబోతుందని దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఇప్పటికే ప్రకటించాడు. దీంతో త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ సినిమా సంగీత దర్శకుడికి సంబంధించిన ఒక విషయం ప్రస్తుతం హాట్‌టాప్‌కిగా మారడంతో పాటు– అభిమానులలో అందోళనకి గురిచేస్తుంది. ఇంతకీ ఆ విషయం ఏమిటంటే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. తన తదుపరి సినిమాలన్నింటికీ అనిరుధ్ రవిచందర్‌తోనే కలిసి పనిచేస్తానని సంచలన ప్రకటన చేశాడు. అనిరుధ్ రిటైర్ అయ్యేంతవరకు మరొకరితో పనిచేయబోనని లోకేష్ తెలిపాడు. దీంతో లోకేష్ చేసిన వ్యాఖ్యలు 'ఖైదీ' అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. 'ఖైదీ' మొదటి భాగం బ్లాక్ బస్టర్ హిట్ కావడానికి ముఖ్య కారణం సంగీత దర్శకుడు సామ్ సి.ఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్. పాటలు లేని ఈ చిత్రానికి సామ్ అందించిన బీజీఎం ప్రాణం పోసింది. ముఖ్యంగా కార్తీ బిర్యానీ తినే సీన్‌లో వచ్చే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అయితే సినిమాకే హైలైట్‌గా నిలిచింది. దీంతో 'ఖైదీ 2'లో కూడా సామ్ సి.ఎస్. మ్యాజిక్‌ను మరోసారి చూస్తామని అభిమానులు ఆశించారు. అయితే సడన్‌గా లోకేష్ మాత్రం నేను అనిరుధ్‌తో తప్ప ఇంకా ఎవరితో పని చేయనని చెప్పడం మూవీ లవర్స్‌ని అందోళన పరుస్తుంది. అనిరుధ్ గొప్ప సంగీత దర్శకుడే అయినప్పటికీ 'ఖైదీ' మొదటి భాగంలో సామ్ సి.ఎస్. సృష్టించిన బీజీఎం స్థాయిని ఆయన అందుకోగలరా అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు– 'ఖైదీ 2' చిత్రం మరింత ఆలస్య మయ్యే అవకాశాలు ఉన్నాయని కూడా వార్తలు వస్తున్నాయి. లోకేష్ 'కూలీ' తర్వాత రజనీకాంత్, కమల్ హాసన్‌లతో ఒక భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించే పనిలో ఉన్నారని, అలాగే నటు–డిగా కూడా అరంగేట్రం చేయబోతున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 'ఖైదీ 2' ఎప్పుడు మొదలవుతుందనేది ఆసక్తికరంగా మారింది.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685